APTEL 2023/16425

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 193 శుక్రవారం 16 ఫిబ్రవరి 2024 పేజీలు 4. వేల :4 /

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

# మీ సేవాభావానికి మీ అన్న సెల్యూట్



**-సీఎం జగన్. -2.60 లక్షల వలంటీర్లు నా సైన్యం వలంటీర్లు సేవా సైనికులు.**
**పేదల భవిష్యత్తు మార్చేందుకు యుద్ధానికి సిద్ధమా.?**
**-జన్మభూమి కమిటీలు గంజాయి మొక్క.. సచివాలయాలు తులసి మొక్క.**
**-ఎన్నికలు అవ్వగానే చెత్తబుట్టలోకి చంద్రబాబు మేనిఫెస్టో.. వలంటీర్లకు వందనం సభలో సీఎం జగన్.**

ఆంధ్ర ప్రగతి గుంటూరు ఫిబ్రవరి 15
'లంచాలు, వివక్ష లేకుండా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, సేవలను ప్రజల గడపకు పక్కాగా అందిస్తున్న వలటీర్లకు మీ అన్న సెల్యూట్.. ప్రజలకు సేవ చేస్తున్న యువ సైన్యమే మన వలంటీర్ల వ్యవస్థ. మన ప్రభుత్వంలో నిర్మించిన ఈ వ్యవస్థ ద్వారా వివక్షలకు తావు లేకుండా ప్రతీ పేదవాడికి పథకాలు అందిస్తున్నాం. ప్రభుత్వ సేవలు ప్రజలకు అందడంలో వలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా నిలుస్తున్నారు. మీరు వలంటీర్లు కాదు సేవా హృదయాలు. రాబోయే రోజుల్లో వలంటీర్లు భావి లీడర్లు అవుతారు. ఈ సేవా సైనికులు గత 55 నెలలుగా పేదలకు సేవ చేశారు. మన పథకాలకు వలంటీర్లు బ్రాండ్ అంబాసిడర్లు. ఇప్పుడు పేదల భవిష్యత్తు మార్చేందుకు యుద్ధానికి సిద్ధమా'.. అని సీఎం జగన్ అన్నారు. ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న సేవా వజ్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని సీఎం జగన్ ప్రారంభించారు.


రాష్ట్రవ్యాప్తంగా 7 రోజుల పాటు జరిగే ఈ పురస్కారాల ప్రదాన కార్యక్రమాన్ని గుంటూరు జిల్లా, ఫిరంగిపురంలో గురువారం నాడు లాంఛనంగా ప్రారంభించి స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడారు. 875 మంది వాలంటీర్లకు సేవావజ్రా అవార్డులు. 4,150 మంది సేవారత్న అవార్డులతో గౌరవం. 2,50,439 మందికి సేవామిత్ర అవార్డులతో సన్మానం. 2,55,464 మంది వాలంటీర్లకు అభివందనలతో నగదు బహుమతి. లంచాలు, వివక్ష వ్యవస్థను వాలంటీర్ల బద్దలు కొట్టారు. మీ నిజాయితీని గుర్తిస్తూ నాలుగేళ్లుగా బహుమతులు ఇస్తున్నామని సీఎం జగన్ పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2.60 లక్షల మంది వలంటీర్లు పేదలకు మంచి చేయడంలో ముందుండి నా సైన్యంగా నిలుస్తున్నారని సీఎం జగన్ కొనియాడారు. చంద్రబాబు మేనిఫెస్టో హైదరాబాద్ లో పుడితే మన మేనిఫెస్టో ప్రజల కష్టాలను చూస్తూ సాగిన పాదయాత్రలో రూపుదిద్దుకుందన్నారు. రైతులు మొదలు అవ్వాతాతల, అక్కాచెల్లెమ్మలకు వలంటీర్ల వ్యవస్థ తోడుగా నిలుస్తోందన్నారు. కులం, మతం, ప్రాంతం చూడకుండా అర్హతే ప్రామాణికంగా.. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. చంద్రబాబు పాలనలో 39 లక్షల మందికి మాత్రమే పెన్షన్ వచ్చేదని ఆ పెన్షన్లకు కూడా జన్మభూమి కమిటీ అనుమతి తీసుకోవాల్సి వచ్చేదంటూ సీఎం జగన్ విమర్శించారు.




## వైసీపీ పాలనలో రాష్ట్ర భవిష్యత్తు విధ్వంసమైంది.

ఆంధ్ర ప్రగతి విజయవాడ ఫిబ్రవరి 15:
పసుపుదళం, జనసైనికులు కుర్చీ మడత పెడితే.. జగన్ కుర్చీ ఖాళీ అవుతుందని తెదేపా అధినేత చంద్రబాబు హెచ్చరించారు. జగన్ చొక్కాలు మడత పెట్టడానికి సిద్ధమైతే ..ప్రజలంతా కుర్చీలు మడత పెడతారని వ్యాఖ్యానించారు. ప్రజల భవిష్యత్తు కోసమే పవన్ కల్యాణ్‌తో కలిసి పోరాడుతున్నట్లు స్పష్టం చేశారు. తిరగబడతారో.. బానిసలుగా ఉండిపోతారో ప్రజలే తేల్చుకోవాలన్నారు. వైకాపా ప్రభుత్వంలో జరిగిన విధ్వంసంపై సీనియర్ జర్నలిస్ట్ ఆలపాటి సురేశ్ కుమార్ రచించిన 'విధ్వంసం' పుస్తకావిష్కరణ కార్యక్రమం విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ సెంటర్‌లో గురువారం రాత్రి జరిగింది. తెదేపా అధినేత చంద్రబాబు పుస్తకాన్ని ఆవిష్కరించి .. తొలి ప్రతిని జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు అందించారు.

చంద్రబాబు మాట్లాడుతూ.. జగన్‌లాంటి దుర్మార్గుడు వస్తారని తెలిస్తే ఆనాడు అమరావతి రైతులు రాజధాని కోసం భూములు ఇచ్చేవారు కాదని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ముక్కోటి దేవతలు కూడా జగన్ నుంచి అమరావతిని కాపాడలేకపోయారని వ్యాఖ్యానించారు."ఐదేళ్లలో రాష్ట్ర భవిష్యత్తు విధ్వంసమైంది. వైకాపా అరాచకాలకు నేను, పవన్ కల్యాణ్ కూడా బాధితులమే. విధ్వంసం అనేది ఒక పుస్తకం కాదు.. జర్నలిస్టు ధర్మాగ్రహం. సురేశ్ కుమార్ కూడా రేపు వైకాపా బాధితుడు అవుతారు. రాష్ట్రంలో విధ్వంసకర పాలనపై పుస్తకం రావడం చరిత్రలో ఇదే తొలిసారి. నియంతపాలనలో ప్రజాస్వామ్యం విధ్వంసమైంది. ఐదు కోట్ల




మంది ప్రజల మనసులో ఏముందో 185 అంశాలతో ఇందులో స్పష్టంగా రాశారు. రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రిని సైకో అని పిలుస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఐదేళ్లుగా అమరావతిలో ఆస్తులను విధ్వంస చేశారు. 3 రాజధానుల పేరుతో ఆటలాడుతున్నారు. ఇప్పుడు నాలుగో రాజధాని అంటున్నారు" అని వ్యాఖ్యానించారు.

ఈ పుస్తకం..భవిష్యత్తు రాజకీయాలకు గీటురాయి

పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. "విధ్వంసం పుస్తకంలో కొన్ని పేజీలు చదివాను. ప్రజల పక్షాన రాశారు. కూల్చివేతలతో మొదలైన ప్రభుత్వం కూలిపోతుంది. వైకాపా వ్యతిరేక ఓటు ఎందుకు చీలకూడదో ఈ పుస్తకంలో వివరించారు. 2019 నుంచి ఈరోజు వరకు చాలా ఇబ్బందులు పడ్డాం. రాష్ట్రంలో ప్రజలు అనుభవించిన కష్టాలను ఇందులో రాశారు. విధ్వంసం పుస్తకం భవిష్యత్తు రాజకీయాలకు గీటురాయిగా ఉంటుంది" అని తెలిపారు

## హైదరాబాద్ రాజధాని వెనుక వైసిపి ప్లాన్ ఏముంది..?



ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 15:
ఏపీ విభజన సందర్భంగా కేంద్రం రెండు రాష్ట్రాల్ని విడదీసినప్పుడు ఆంధ్రప్రదేశ్ కు రాజధాని లేకపోవడం, అప్పటికే రాజధాని అయిన హైదరాబాద్ ను అందరూ వాడుకుంటున్న కారణంగా ఉమ్మడి రాజధానిగా పదేళ్ల పాటు ఉంటుందని ప్రకటించింది.దీంతో రాష్ట్రం తెచ్చుకున్న తెలంగాణతో పాటు విభజనకు గురైన ఆంధ్రప్రదేశ్ కూడా దీన్ని స్వాగతించాయి. అయితే పదేళ్లు ముగిసిపోవడంతో ఇప్పుడు తిరిగి దాన్ని కొనసాగించాలన్న డిమాండ్ ను వైసీపీ తెరపైకి తెస్తోంది.

తాజాగా విశాఖలో మీడియాతో మాట్లాడిన వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి విశాఖ రాజధాని పూర్తయ్యే వరకూ అంటే కనీసం రెండేళ్ల పాటు హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని కేంద్రాన్ని కోరతామంటూ బాంబుపేల్చారు. దీనిపై మిశ్రమ స్పందన రావడంతో వైసీపీ ఆత్మరక్షణలో పడింది. ఈ నేపథ్యంలోనే నిన్న మంత్రి బొత్సతో రాజధానిపై తేల్చాల్సింది కేంద్రమేనంటూ చెప్పించింది. అయినా వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యల వేడి మాత్రం చల్లారడం లేదు.హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా మరికొంతకాలం కొనసాగించాలన్న వైవీ సుబ్బారెడ్డి డిమాండ్ పై బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఘాటుగా స్పందించారు. పదేళ్లు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఇచ్చినప్పుడు వాడుకోలేకపోయారని, ఇప్పుడు హైదరాబాద్ వ్యవహారాన్ని రాజకీయంగా వాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారంటూ మండిపడ్డారు. ఐదేళ్లు అధికారమిస్తే ఒక్క రాజధాని కూడా నిర్మించలేదని, మూడు రాజధానుల పేరుతో ప్రజల్ని సంక్షోభంలోకి నెట్టారని జీవీఎల్ మండిపడ్డారు.

ఇప్పుడు ఎన్నికల వేళ హైదరాబాద్ ఉమ్మడి రాజధాని కొనసాగింపు కోరడం ప్రజల దృష్టి మరల్చేందుకేనని బీజేపీ ఎంపీ జీవీఎల్ తెలిపారు. నాలుగో రాజధాని అంశం ఎన్నికల ఎత్తుగడగా ఆయన అభివర్ణించారు. దీనికి బదులు ఏపీ రాజధానిగా ఇప్పటికే గుర్తించిన అమరావతినే అభివృద్ధి చేస్తే మంచిదని జీవీఎల్ అభిప్రాయపడ్డారు. ఏపీ ఆత్మనిర్భర్ కావాలంటూ ఆయన ఆకాంక్షించారు.

## రెడ్ బుక్ చూసి వైసిపి నేతలు భయపడుతున్నారు.. లోకేష్


ఆంధ్ర ప్రగతి శ్రీకాకుళం ఫిబ్రవరి 15:
శ్రీకాకుళం జిల్లా రాజాం నియోజకవర్గంలో టీడీపీ నేత నారా లోకేశ్ శంఖారావం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.వచ్చే ఎన్నికల్లో వైసీపీ దొంగ ఓట్లతో గెలవాలని చూస్తోందని ఆరోపించారు. ఈ క్రమంలో అధికారులు నీతి, నిజాయితీతో పని చేయాలని సూచించారు. రెడ్ బుక్ చూసి వైసీపీ నేతలు భయపడుతున్నారని లోకేశ్ తెలిపారు.

అలాగే ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఇచ్చే సలహాలు అన్నీ పనికిమాలిన సలహాలేనని విమర్శించారు. సజ్జలకు రెండు చోట్ల ఓట్లు ఉన్నాయన్న లోకేశ్ తిరుపతి ఉప ఎన్నికలో వైసీపీ గెలుపుకు దొంగ ఓట్లే కారణమని ఆరోపణలు చేశారు. దొంగ ఓట్ల వ్యవహారంపై త్వరలోనే విచారణ నివేదిక వస్తుందన్నారు. ఈ నేపథ్యంలో అక్రమాలకు పాల్పడిన వారంతా జైలుకు వెళ్తారని తెలిపారు.



## పొత్తులపై.. బీజేపీ బెట్టు చేస్తోందా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 15:
బీజేపీతో పొత్తు కోసం ప్రయత్నిస్తున్న టీడీపీ.. రాజకీయంగా ఒక్కసారిగా సైలెంట్ అయిపోయింది. చంద్రబాబు మూడు రోజుల క్రితం ఢిల్లీ వెళ్లి అమిత్ షాతో పొత్తుల విషయమై చర్చలు జరిపిన విషయం తెలిసిందే.దీంతో టీడీపీతో పొత్తుకు బీజేపీ సిద్ధంగా ఉందని.. ఆ పార్టీని తిరిగి ఎన్డీయే కూటమిలోకి చేర్చుకునేందుకు పరిశీలిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అంతేకాదు బీజేపీకి కేటాయించే సీట్ల వ్యవహారం కూడా రాజకీయ వర్గాల్లో చర్చకు వచ్చింది. అయితే అనూహ్యంగా చర్చల వ్యవహారం సహా పొత్తుల విషయం కూడా సైలెంట్ అయిపోయింది. పొత్తుల వ్యవహారం ఏమైందని టీడీపీ వర్గాల్లో కూడా చర్చ నడుస్తోంది. పొత్తులపై బీజేపీ ఇంకా గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడంతో కాషాయ దళం మనసు మార్చుకుందా అనే సందేహాలను వ్యక్తం చేస్తున్నారు. అయితే పొత్తుల వ్యవహారం చంద్రబాబు ఎవరితోను చెప్పుకోలేకపోతున్నారు. ఎందుకంటే ఢిల్లీ నుంచి వచ్చిన తర్వాత పార్టీ కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయలేదు. సీనియర్ నేతలతో బీజేపీతో జరిగిన సమావేశం గురించి చర్చించలేదు. అంటే చంద్రబాబే లోలోపల ఏదో విషయమై మదన పడుతున్నారని ప్రస్తుత పరిస్థితులు గమనిస్తే అర్థం అవుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎందుకుంటే ఢిల్లీ వెళ్లకముందు పార్టీ నాయకులతో వీడియో కాన్ఫరెన్స్ లు, నియోజవర్గాలపై సమీక్షలు, సమావేశాలు నిర్వహించారు. ఢిల్లీ పర్యటన తర్వాత ఒక్కసారిగా పరిణామాలు అన్నీ వేగంగా మారిపోయాయి. ఎక్కడికక్కడ పార్టీ కార్యక్రమాలు స్తంభించిపోయాయి.



అసలు అమిత్ షా ఏం అడిగారు.చంద్రబాబు ఏం ఇస్తా అన్నారు. ఒక్కటి మాత్రం ఖాయంగా చెప్పవచ్చు. గతంలో మాదిరిగా చంద్రబాబు ఇస్తే తీసుకునే పరిస్థితిలో బీజేపీ లేదు. ఆ పార్టీ చెప్పిన విధంగా వింటే పొత్తులకు అంగీకారం చెప్తుంది. లేకపోతే ఒంటరిగా అయినా పోటీకి సిద్ధం అవుతుంది. ఇంతకీ ఏం అడిగింది అనేది రాజకీయ విశ్లేషకులకు సైతం అర్థం కావడం లేదు. పవర్ షేరింగ్ అడిగారా.. లేక పవన్ కల్యాణ్ ను సీఎం చేయమని కోరారా. ఏంటనేది అర్థం కావడం లేదు. ఏదేమైనా పొత్తుల వ్యవహారం టీడీపీలో ఆసక్తిగా మారింది.

# మీ సేవాభావానికి మీ అన్న సెల్యూట్- సీఎం జగన్.

గడప గడపకు వెళ్లి పెన్షన్ ఇస్తున్న వ్యవస్థ దేశంలోనే ఎక్కడా లేదన్నారు. ప్రజల కష్టాలను చూసి పుట్టిందే మన పార్టీ మేనిఫెస్టో అని ఆ మేనిఫెస్టోను 99 శాతం అమలు చేస్తున్నా, ప్రజలకు మంచి చేస్తున్నా ప్రతి పక్షాలు విష ప్రచారం చేస్తున్నాయని సీఎం జగన్ మండిపడ్డారు.

గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను దోచుకున్నారని విమర్శించారు. చంద్రబాబు జన్మభూమి కమిటీలకు ప్రస్తుత సచివాలయ వ్యవస్థ మధ్య కొండంత తేడా ఉందన్నారు. జన్మభూమి కమిటీలు గంజాయి మొక్కలైతే.. సచివాలయాలు మొక్కలు అన్నారు. గతంలో జన్మభూమి కమిటీల అరాచకాల వల్ల జనం నష్టపో?యారని మనందరి ప్రభుత్వంలో పేదలకు సేవ చేయడానికి, మంచి చేయడానికే వ్యవస్థలు పుట్టాయన్నారు. మన వ్యవస్థల ద్వారా ప్రతీ గ్రామంలో స్కూళ్లు, ఆస్పత్రులు మారాయని, పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య సురక్ష ప్రవేశపెట్టి ఆరోగ్య భద్రతను కల్పించామని సీఎం జగన్ అన్నారు. గత ప్రభుత్వంలో ప్రతీ పథకానికి లంచం ఇవ్వాల్సివచ్చేదని, ఇప్పుడు ప్రజలకు తమకు రావాల్సిన సంక్షేమం, సేవలను హక్కుగా, గౌరవంగా పొందుతున్నారన్నారు. గతంలో ప్రతీ పనికి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉంటే మన ప్రభుత్వం ప్రతి సేవను ప్రజల గడప వద్దకే తీసుకెళు తున్నామని, ఈ ఘనత మన వలంటీర్లకు దక్కుతుందన్నారు.

పొత్తులు, కుట్రలతో రాజకీయాలు చేసే చంద్రబాబు వచ్చే ఎన్నికల్లో ప్రజలను మోసం చేయడానికే సాధ్యంకాని హామీలు ఇస్తున్నారని సీఎం జగన్ విమర్శించారు. చంద్రబాబు వేరే రాష్ట్రాల్లోని హామీలను కిచిడీ చేసి మేనిఫెస్టో అంటున్నారన్నారు. చంద్రబాబు హామీలకు రూ. లక్షా 26 వేల 140 కోట్లు అవుతుందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసిన చరిత్ర ఎలాగో లేదు. ఇవి కూడా ఎలాగో ఇచ్చేది లేదు కాబట్టి చంద్రబాబు ఏదేదో చెప్తారని సీఎం జగన్ విమర్శించారు. చంద్రబాబు పాలన విషవృక్షం, మన పాలన కల్పవృక్షం. నా పాలనకు మీరంతా బ్రాండ్ అంబాసిడర్లు వాలంటీర్ల సేవలకు గర్విస్తూ సెల్యూట్ చేస్తున్నా. ఇవాళ్టి నుంచి వారంపాటు వాలంటీర్లకు వందనం కార్యక్రమం. పేదవాళ్లకు మంచి చేయాలన్న తపన చంద్రబాబుకు లేదని సీఎం జగన్ విమర్శించారు. 'నా 8 పథకాలకు రూ.52,700 కోట్లు కావాలి. నేను ఇస్తున్న ఈ స్కీమ్‌లను టచ్‌చేసే ధైర్యం ఎవ్వరికీ లేదు. నేను చాలా కష్టపడితే ఏడాదికి 70 వేల కోట్లు ఇస్తున్నా. మరి చంద్రబాబు ఏటా లక్షా 26వేల కోట్లు ఇవ్వగలరా. ఎన్నికలయ్యాక చంద్రబాబు మేనిఫెస్టోని చెత్తబుట్టలో పడేస్తారు. ఈ నిజాలన్నీ వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి చెప్పాలి. ప్రజలు మోసపోకుండా వాలంటీర్లే అవగాహన కల్పించాలి. మేనిఫెస్టోను ఏనాడూ అమలు చేయని చంద్రబాబుకు ఓటేస్తే సంక్షేమ పథకాల రద్దుకు బటన్ నొక్కినట్టే అనే విషయం ప్రజలకు చెప్పాలి' అని సీఎం జగన్ సూచించారు.

మన యువ సైన్యం రాబోయే రెండు నెలలు యుద్ధానికి సిద్ధం కావాలని సీఎం జగన్ సూచించారు. గతంలో చంద్రబాబు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, మన ప్రభుత్వం చేసిన మంచిని ప్రతీ ఇంటికి వెళ్లి వివరించాలని కోరారు. మన చొక్కా చేతులు మడత పెట్లాల్సిన సమయం వచ్చేసిందని మన పాలనలో లంచాలు, వివక్ష లేకుండా పథకాలు అందుతున్న విషయాన్ని ప్రజలకు గుర్తు చేయాలన్నారు. చంద్రబాబు వస్తే.. చంద్రముఖీలు వస్తాయని ప్రతీ ఇంటికీ వెళ్లి చెప్పాలని 58 నెలల పాలనలో వ్యవస్థలో మార్పు వచ్చిందంటే దానికి వలంటీర్లే కారణమని సీఎం జగన్ అన్నారు. వలంటీర్ల వ్యవస్థ అంటే చంద్రబాబుకు కడుపుమంటని విమర్శించారు. ఒక్క జగన్ ఒకవైపు.. దుష్టచతుష్టయం మరో వైపు ఉందని పేర్కొన్నారు. మంచి చేశాం కాబట్టే ప్రజల్లోకి వెళ్తున్నామన్నారు. ప్రసంగం అనంతరం ప్రతి శాసనసభా నియోజకవర్గంలో అత్యుత్తమ ర్యాంకు సాధించిన మొదటి ఐదుగురు వలంటీర్ల చొప్పున రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో 875 మంది వలంటీర్లకు సేవావజ్ర అవార్డుతోపాటు సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జ్, మెడల్, రూ.45,000 చొప్పున నగదు బహుమతిని వంటీర్లకు సీఎం జగన్ పురస్కారాలు అందించారు.

పేదలకు మంచి చేసే యజ్ఞంలో వాలంటీర్ల సేవలు చిరకాలం కొనసాగేలా వారిని మరింతగా ప్రోత్సహిస్తూ, ఇప్పటివరకు ఇస్తున్న నగదు పురస్కారాల మొత్తాన్ని మరింత పెంచి అందిస్తున్న సీఎం జగన్ ప్రభుత్వం.

| కేటగిరీ | ఇప్పటివరకు మనం అందించింది (రూ.లలో) | పెంచి ఇస్తున్నది (రూ.లలో) |
|---|---|---|
| సేవా వజ్ర | 30,000 | 45,000 |
| సేవా రత్న | 20,000 | 30,000 |
| సేవా మిత్ర | 10,000 | 15,000 |

దీంతో పాటు, వైఎస్సార్ పెన్షన్ కానుక, ఆసరా తదితర పథకాల లబ్ధిదారుల మనోభావాలను అత్యుత్తమంగా సేకరించి, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పారదర్శకంగా ఎంపిక చేయబడిన 997 మంది వాలంటీర్లకు ప్రత్యేకంగా నగదు బహుమతులు.. ఒక్కో వాలంటీర్ కు మండల, పట్టణ, మున్సిపల్ కార్పొరేషన్ స్థాయిలో రూ. 15 వేలు, నియోజకవర్గ స్థాయిలో రూ.20 వేలు, జిల్లా స్థాయిలో రూ. 25 వేల చొప్పున మొత్తం రూ. 1.61 కోట్ల నగదు బహుమతుల ప్రదానం..

కనీసం సంవత్సర కాలంగా నిరంతరాయంగా సేవలందిస్తున్న వాలంటీర్లకు, వారు అందించిన సేవల ఆధారంగా 3 కేటగిరీల్లో పురస్కారాలు. అవినీతికి తావులేకపోవడం, సచ్ఛీలత, ఇంటింటి సర్వే, హాజరు ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్నామని తెలియజేయడం, యాప్ వినియోగం, నవరత్నాల అమల్లో భాగస్వామ్యం, రేషన్ డోర్ డెలివరీ, పెన్షన్ / రైస్ / ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేయించడం, ప్రజలకు అన్ని రకాలుగా సహాయం అందించడం తదితర అంశాల్లో పనితీరు ప్రామాణికంగా అవార్డులకు ఎంపిక.

సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జ్, మెడల్ తో పాటు రూ. 45,000 నగదు బహుమతి. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యుత్తమ ర్యాంకు సాధించిన మొదటి ఐదుగురు వాలంటీర్లకు 175 నియోజకవర్గాలలో 875 మంది వాలంటీర్లకు సేవా వజ్ర పురస్కారాల ప్రధానం

సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జ్, మెడల్ తో పాటు రూ. 30,000 నగదు బహుమతి. ప్రతి మండలం/మున్సిపాలిటీ పరిధిలో 5 మంది చొప్పున, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో 10 మంది చొప్పున టాప్ 1 ర్యాంకు సాధించిన వాలంటీర్లకు...మొత్తంగా 4,150 మందికి "సేవా రత్న" పురస్కారాల ప్రదానం.

సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జ్ తో పాటు రూ.15,000 నగదు బహుమతి. రాష్ట్ర వ్యాప్తంగా ఏడాది పాటు ఎటువంటి ఫిర్యాదులు, వివాదాలు లేకుండా పని చేసిన 2,50,439 మంది వాలంటీర్లకు.. "సేవామిత్ర" పురస్కారాల ప్రదానం.

# అధికారులు జెండా ఎగరేస్తే అది ఆనవాయితీ.

**- ప్రజలు జెండా ఎగరేస్తే అది పండగ.- ప్రజలే జండా ఎగరేసే రోజు రావాలి.**
**- అది పవన్ కళ్యాణ్ కే సాధ్యం.- జనసేన పార్టీ మండల కన్వీనర్ పసుల నరేంద్ర.**



ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ ఫిబ్రవరి 15: అధికారులు జెండా ఎగరేస్తే అది ఆనవాయితీ , ప్రజలు జెండా ఎగరేస్తే అది పండగ అవుతుందని , కానీ ప్రజలే జండా ఎగరేసే రోజు రావాలని , అది పవన్ కళ్యాణ్ కు మాత్రమే సాధ్యపడుతుందని జనసేన పార్టీ శిరివెళ్ళ మండల కన్వీనర్ పసుల నరేంద్ర ఉద్ఘాటించారు. మూడు వేల మంది కౌలు రైతులకు కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున అందిస్తూ , వారి కుటుంబంలో ఉన్న పిల్లల పోషణ బాధ్యత కూడా తీసుకున్న ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ మాత్రమేనని ఆయన సేవలను కొనియాడారు.

దేశ సమగ్రత , రాష్ట్ర సంక్షేమం కోసం ప్రాణత్యాగాలకైనా సిద్ధపడి జనసేన పార్టీని స్థాపించి , అడుగడుగునా ప్రజల హర్షధ్వానాల మధ్య , విశిష్టమైన సేవలు అందిస్తున్న మహా వ్యక్తి పవన్ కళ్యాణ్ అని పసుల నరేంద్ర తెలిపారు.

రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాలు , షెడ్యూల్డ్ తెగలు , వెనుకబడిన తరగతులు , క్రిస్టియన్ మైనారిటీ , ముస్లిం మైనారిటీ , అగ్రవర్ణాల్లో ఉన్న పేదల అభివృద్ధి చెందాలి అంటే పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని , ఆయన ద్వారా మాత్రమే సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని , గ్రామాలు పట్టణాలు నగరాలు సస్యశ్యామలమవుతుందని తెలియజేశారు. పూర్వపు ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అడుగుజాడల్లో నడుస్తూ , ఈ మధ్య కాలంలోనే ఆయన స్మృతి స్మారకవనానికి ఒక కోటి రూపాయలు విరాళం ఇచ్చిన మహానుభావులు పవన్ కళ్యాణ్ అని తెలిపారు.


ఈ దేశం కోసం అసువులు బాసిన స్వాతంత్రోద్యమ నాయకుల అడుగుజాడల్లో నడుస్తున్న ఏకైక భీమ్లా నాయక్ పవన్ కళ్యాణ్ అని తెలిపారు.

ఇలాంటి గొప్ప నాయకుడిని ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని , అందరం కలిసికట్టుగా జనసేన తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని ఈ సందర్భంగాపసుల నరేంద్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

వైసీపీ పాలనలో నియోజక వర్గం అస్తవ్యస్తమయిందని , దీనిని సరి చేయాలంటే జనసేన - తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని , అది పవన్ కళ్యాణ్ తోనే సాధ్యమవుతుందని , నియోజకవర్గంలో జనసేన పార్టీకి ఒక అవకాశం ఇవ్వండి అని శిరివెళ్ళ మండల ప్రజలను ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు , జనసైనికులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం చేసిన పూర్వ విద్యార్థులు.



ఆంధ్ర ప్రగతి మహానంది, ఫిబ్రవరి15:

సిరివెళ్ల మండలం మహాదేవపురం గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు (2000-01) పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ స్నేహితుని కూతురు కోసం ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చారు. గుండంపాడు కు చెందిన మల్లికార్జున రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో పూర్వ విద్యార్థులు తమ వంతు సాయంగా రూ. 51000 రూపాయలు మల్లికార్జున రెడ్డి కూతురు పూజిత పై, గురువారం బివో ఐ బ్యాంక్ నందు, సుకన్య సమృద్ధి యోజన పథకం కింద డిపాజిట్ చేశారు. ఆ బాండ్ ను మృతుని భార్యకు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గాజులపల్లె గ్రామానికి చెందిన భాస్కర్, రంగస్వామి రెడ్డి మాట్లాడుతూ.. తమ స్నేహితులతో ఎవరికి, ఏ కష్టం వచ్చినా, తాము సాయం చేయడానికి ముందుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రమణ,హుస్సేన్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# 5 వార్డ్ నుండి 30 కుటుంబాలు టిడిపిని విడి ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరిక.

**-వై యస్ ఆర్ పార్టీ విజయానికి మనమందరం కలిసి కృషిచేద్దాం...ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 15:

శిల్పాకుటుంబం లో మీరందరు కూడా కుటుంబ సభ్యులేనని మనమందరం కలిసి రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషిచేద్దామని ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నంద్యాల పట్టణం 5వ వార్డు కౌన్సిలర్స్ ఆరిఫ్నయక్,బషీద్,ఆషిఫ్ నాయక్, ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన కరిముల్లా, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు దాదాపుగా 30 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్సీపీలోకి చేరడం జరిగింది. పార్టీకండువాలుకప్పి ఎమ్మెల్యే వీరందరిని వైఎస్సార్సీపీ కుటుంబంలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధిని, అలాగే నంద్యాల పట్టణంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీని వీడి వైఎస్సార్సీపీలోకి రావడం అభినందనీయం అన్నారు. ప్రధానంగా యువత వైఎస్సార్పార్టీలోకి రావడం ఎంతో శుభపరిణామం అన్నారు. ఓల్డ్ టౌన్లో మునుపెన్నడు లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజకీయంగా అవకాశాలు కల్పిస్తూ అందరిని సమానంగా చూస్తున్నామని తెలిపారు. జగనన్న పాలనపై శిల్పా కుటుంబంపై నమ్మకంతో పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి భరోసాకల్పిస్తున్నామని, ఎల్లప్పుడు తన ఇంటి తలుపులు తెరచి ఉంటాయని, ఏకష్టం వచ్చినా, సమస్య వచ్చినా తన వద్దకు నిరభ్యరంతరంగా రావచ్చుని మీకుకు నేనున్నానని హామీ ఇచ్చారు. నంద్యాలలో ప్రశాంత వాతావరణం ఉందని, ఎక్కడా దౌర్జన్యాలు, కబ్జాలు, గొడవలకు తావులేదని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీని అత్యధిక మెజారిటీతో సీఎంగా జగనన్నను,నంద్యాలలో తనను గెలిపించాలని కోరారు. ఎంతో కాలంగా టీడీపీకి అనేక సేవలు చేసిన కరిముల్లాకు ఆ పార్టీలో సరైన గౌరవం, సముచిత స్థానం కల్పించలేదని, వైఎస్సార్సీపీలోనే తమకు న్యాయం ఉందని భావించి టీడీపీని వీడి వైఎస్సార్సీపీలోకి రావడం సంతోషంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారు కరిముల్లా, సద్దాం, అహమ్మద్, రఫీ, ముజల్,నాయమత్,అలీ,హుసేన్, ఫజల్, షోహెల్,ఆషిఫ్,వసీం,ఫారహన్ సమీర్,ఆషిఫ్,షఫీ,రఫీ,ఫిరోజ్,మరియు వారి మిత్ర బృందం పాల్గొన్నారు

# వీధి నాటకాల ద్వారా ఎయిడ్స్ పై అవగాహన.



ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 15:

మహానంది మండలం యు.బొల్లవరం గ్రామంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు, డి పి ఎం అలీ హైదర్ సహాకారంతో,నంద్యాల జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, నారాయణ కళాజాత బృందంతో వీధి నాటకాల ద్వారా హెచ్.ఐ.వి ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు.ఈ వీధి నాటకం ద్వారా హెచ్.ఐ.వి ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది,ఎలా వ్యాపించదు,రాకుండ ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి,వ్యాధిగ్రస్థుల పట్ల వివక్షత,చిన్న చూపు లేకుండా ఎలా సమాజంలో కలిసి జీవించాలి,అదేవిధంగా క్షయ,సుఖవ్యాధులు,కండోమ్ ( నిరోద్ ) యొక్క ఉపయోగాల గూర్చి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జమాల్ బీ,సీ.హెచ్.వో. హసీనా బీ,ఆశా వర్కర్లు,సచివాలయ సిబ్బంది టి.రాజు ,చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ కె.టి.చంద్ర శేఖర్ , మీరామ్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# పారంపర్య మూలికా వైద్యంలో ఆపరేషన్ లేకుండా వైద్యం అందిస్తున్న పసుపులేటి రాజ్ కుమార్ కుమార్.

- వెన్నెముక సమస్యకు మర్మ చికిత్స విధానంతో నూరు శాతం ఫలితాలు.
-పాత్రికేయ వృత్తి ఒకవైపు,పారం పర్య మూలికా వైద్యం మరో వైపు.
-ప్రచారం కు దూరం...మంచి వైద్యానికి దగ్గర.
- తన సేవలతో అనతి కాలంలోనే మేధావుల ప్రశంసలు అందుకుంటున్న సీనియర్ జర్నలిస్ట్ మహా న్యూస్ కుమార్.










ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 15:
పకృతి ప్రసాదించిన వనమూలికలు,పూర్వకాలంలో వనమూలికలు,తైల మర్దనాలతో ఎన్నో రోగాలు మటుమాయం అయ్యాయి. మొండి రోగాలు సైతం పట్టాపంచలు అవుతున్నాయి.ప్రస్తుత సమాజంలో చిన్నా,పెద్ద వారికి వెన్నెముక సమస్య,మోకాళ్ళ నొప్పులు,గ్యాస్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు.ఉపశమనం పొందడానికి అల్లోపతి మందులను ఆశ్రయిస్తున్నారు.కాసింత ఉపశమనం తప్పా మొండి వ్యాధులు తగ్గక ఇబ్బందులు పడుతున్నారు.పూర్వకాలం నుంచి ఎందరో వనమూలికలు,మర్మ చికిత్స తో ఎన్నో రోగాలను మటుమాయం చేశారు.ఒక వైపు పాత్రికేయ వృత్తికి న్యాయం చేస్తూ,మరో వైపు ఆయుర్వేదంలో పట్టు సాధించి మర్మ చికిత్స తో ఎందరో మొండి జబ్బులను ఆపరేషన్ లేకుండా,ప్రచారం కు దూరంగా వుంటూ,జబ్బులు ఆపరేషన్ లేకుండా తగ్గిస్తూ తక్కువ సమయంలో మంచి ఆయుర్వేదం,మర్మ చికిత్స వైద్యులుగా పేరు సంపాదించుకున్నారు.వివరాల్లోకి వెళితే మహా న్యూస్ లో నంద్యాల జిల్లా ఇంచార్జ్ గా పని చేస్తున్న కుమార్ మర్మ చికిత్స విధానంతో వెన్నుముక సమస్యకు ఆపరేషన్ లేకుండా నూరు శాతం పలితాలు సాధిస్తున్నారు.పాత్రికేయ వృత్తిలో రాణిస్తూ,ఆయుర్వేదం లో పట్టు సాధించి ప్రభుత్వ నిభందనలు అన్ని పాటించి బెస్ట్ ఆయుర్వేద వైద్యులుగా సర్టిఫికెట్ పొందారు.బొమ్మల సత్రం లోని రహదారులు,భవనాలు శాఖ అతిధి గృహం వెనుక పారం పర్య మూలికా వైద్యం ఆసుపత్రిని ఏర్పాటు చేశారు.ప్రతి రోజూ ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వైద్య సేవలు అందిస్తున్నారు.కిడ్నీలో రాళు ళ్ళ,సోరియాసిస్,కామెర్లు,మొలలు,కలిన గాయాలు,చర్మ వ్యాధులు, కీళ్ల నొప్పుల, కీళ్ల వాతం, మెడ,భుజం,నడుము నొప్పులు,గ్యాస్ ట్రబుల్,పుట్టుకతో కాకుండా మద్యన కాళ్ళు,చేతులు సచ్చు పడినా వారికి మూలికా చూర్నాలు,మూలికలతో తయారు చేసిన తైలాలతో మర్దన చేస్తూ ఎన్నో రోగాలు నయం చేస్తున్నారు.చింతామణి కంటే మెరుగైన వైద్యం చేస్తున్నారు.కరోనా విపత్తులో ఆనందయ్య తయారు చేసినటువంటి పసురు వైద్యం తయారు చేసి ఎందరికో ఉచితంగా ఇచ్చి వేల మంది ప్రాణాలు కాపాడారు.లక్షలు ఖర్చుపెట్టిన తగ్గని వెన్నెముక వైద్యం వారం రోజుల్లో పూర్తిగా నయం చేస్తున్నారు.ఆపరేషన్ అవసరం వున్నవారు సైతం వచ్చిన వారికి మర్మ చికిత్స తో నయం చేస్తున్నారు.మోకాళ్ళ నొప్పి సమస్య వున్నవారికి సైతం




ఆపరేషన్ లేకుండా మర్మ చికిత్స తో నయం చేస్తున్నారు.కంటి సమస్యలు,సైనస్, చెవి సమస్యలు సునాయాసంగా వైద్యం అందిస్తున్నారు.?
కర్ణాటక,తమిళ్ నాడు,కేరళ,హైదరాబాద్ ప్రాంతాల నుంచి ఎందరో వైద్యం చేయించుకొని హాయిగా వున్నారు.పట్టణాల్లో పలువురికి వెన్నుముక సమస్యను నయం చేశారు.దూర ప్రాంతాలకు వెళ్లి లక్షల్లో డబ్బులు ఖర్చు పెట్టకుండా సమస్యలు వున్నవారు వెళితే మంచి వైద్యం లభిస్తుంది. తన సేవలతో అనతికాలంలోనే ప్రజలతో పాటు మేధావుల ప్రశంసలు అందుకుంటున్నారు పసుపులేటి రాజకుమార్.

# హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసిన చాపిరేవుల గ్రామ ప్రజలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఫిబ్రవరి 15:
నంద్యాల మండలం పరిధిలోని చాపిరేవుల గ్రామంలో ఎస్సీ కాలనీ ప్రజలు తాసిల్దారు చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు చాపిరేవుల విఆర్వో బాలన్న మరియు గ్రామ సర్పంచ్ బి.దేవి ఆధ్వర్యంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డ్ ను చాపిరేవుల పొలిమేరలో గురువారం ఏర్పాటు చేశారు. ఈ హెచ్చరిక బోర్డులో సర్వేనెంబర్ 153 నందలి 17.40 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించడం,ప్రభుత్వ భూమి అక్రమాల చట్టం 1905 ప్రకారం చట్టరీత్యా నేరం అని, ఇలాంటి చర్యలకు పాల్పడిన యెడల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని నంద్యాల తాసిల్దార్ తెలియజేయడం జరిగింది. గతంలో చాపిరేవుల పొలిమేరలోని ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా ఫిబ్రవరి 2వ తేదీ ఎమ్మార్వో సమక్షంలో పోలీసులు జెసిపితో అక్రమంగా వేసిన గుడిసెలను తొలగించడం జరిగిందని గ్రామ ప్రజలు గుర్తుచేశారు . ఇలా అన్యక్రాంతం అవుతుందని చాపిరేవుల ఎస్సీ కాలనీ ప్రజలు ఫిబ్రవరి 5వ తేదీ సోమవారం నాడు స్పందనలో జిల్లా కలెక్టర్ కు అర్జీవడం జరిగింది. కలెక్టర్ వెంటనే స్పందించి చాపిరేవుల పొలిమేరలో ఉన్న ప్రభుత్వభూమి కబ్జాకు, అన్యాక్రాంతం కు గురికాకుండా చూడాలని ఆర్డిఓ మల్లికార్జున రెడ్డికి, ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని గ్రామ ప్రజలు తెలిపారు. ఆ తర్వాత ఫిబ్రవరి 9వ తేదీ ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేయడం జరిగిందని,ఎమ్మార్వో వెంటనే స్పందించి ఇతరులు ఎవరు కూడా కబ్జా చేయకుండా, అన్యక్రాంతం కాకుండా హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసుకోమని చెప్పారని ఎస్సీ కాలనీవాసులు తెలియజేశారు. చాపిరేవుల గ్రామంలో ఎస్సీ కాలనీలో చాలామంది నిరుపేదలు ఉన్నారని,



దాదాపు 400 కుటుంబాలు ఉన్నాయని కలెక్టర్ వెంటనే స్పందించి,ఆ స్థలాలు రాజకీయ నాయకులకు, కబ్జాదారులకు, చేతిలో పడకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమానికి నల్లల సుబ్బరాయుడు, గంటల జీవ రత్నం, జింకల వెంకటయ్య,దబ్బల సూరి,అప్పపోగుల అమృత, బొల్లవరం సంజీవకర్ణ, అప్పపోగుల వెంకటేశ్వర్లు,బోయరేవుల లక్షమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఐక్యతకు క్రికెట్ టోర్నమెంట్.


-ఫాదర్ ఫెర్రర్ సేవలు అభినందనీయం. -జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం.
-మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్

ఆంధ్ర ప్రగతి అనంతపురం ఫిబ్రవరి 15:
నిత్యం పని ఒత్తిడితో ఉన్న వర్కింగ్ జర్నలిస్టుల ఐక్యత కోసమే క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని ఆర్డిటి స్టేడియం నందు గురువారం ఫాదర్ ఫెర్రర్ జర్నలిస్టుల జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ సభ జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మచ్చ రామలింగారెడ్డి పాల్గొన్నారు విజయరాజు జిల్లా కార్యదర్శి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు వెంకటేష్, షాకీర్ వీరశేఖర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, భాష, శ్రీకాంత్ తదితర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లాకు ఫాదర్ ఫెర్రర్ చేసిన సేవలు ఎనలేనివని ఆయన జిల్లాకు చేసిన సేవలు గుర్తుగా ప్రతి ఏడాది జర్నలిస్టులు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు.
టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన మ్యాంచో ఫెర్రర్ ఆర్డిటి ప్రోగ్రామ్ డైరెక్టర్ టోర్నమెంట్ నిర్వహణకు మైదానాన్ని ఇచ్చినందుకు ఆర్డిటి సమస్తకు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని మచ్చ రామలింగారెడ్డి అన్నారు.
జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులు 8 టీములుగా ఏర్పడి క్రికెట్ టోర్నమెంట్ వరుసగా ఐదోవ సంవత్సరం ఫాదర్ ఫెర్రర్ పేరు మీద నిర్వహించడంపట్ల జిల్లా శాఖను అభినందించారు.ఈనెల చివరన 26వ తారీఖున అనంతపురంలో మొట్టమొదటిసారిగా రాష్ట్రస్థాయి వర్కింగ్ జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని ఇందులో మంచిగా ఆడిన వర్కింగ్ జర్నలిస్టులను రాష్ట్ర టోర్నమెంట్ కి ఎంపిక చేసి పంపించడం జరుగుతుందని మచ్చ రామలింగారెడ్డి అన్నారు .ఉదయం జరిగిన మ్యాచ్లో మచ్చ రామలింగారెడ్డి బ్యాటింగ్ చేసి టోర్నమెంట్ ని లాంచనంగా ప్రారంభించారు. కదిరి, తాడిపత్రి,



మడకశిర, అనంతపురం, కళ్యాణ్దుర్గం, ఎలక్ట్రానిక్ మీడియా జట్టు, మీడియా ఎంప్లాయిస్ జట్లు ఈ టోర్నమెంట్లో పాల్గొన్నాయి.టోర్నమెంట్ విజేతలకు ఫాదర్ ఫెర్రర్ ట్రోఫీని అందజేయడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు వెంకటేష్, జిల్లా కార్యదర్శి విజయరాజు తెలిపారు





# చిరు వ్యాపారికి ఆర్థిక సహాయం.

ఆంధ్ర ప్రగతి నంద్యాలలో ఫిబ్రవరి 15:
అయ్యలూరిమెట్ట దగ్గర మద్దిలేటి అనే వ్యక్తి చిన్న హెూటల్ వ్యాపారం చేసుకునేవాడు. రెండు రోజుల క్రితం రాత్రి 8 గంటల సమయంలో కరెంటు షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి హెూటల్ లోని వంటసామాన్లు,బట్టలు,డబ్బుమొత్తం బూడిదపాలు అయిపోయాయి. ఈ విషయం అయ్యలూరు మెట్ట వాసి వైశ్య సోదరుడు చల్లా కృష్ణ ద్వారా వాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బింగుమళ్ల శ్యాంసుందర్ గుప్త కు తెలియజేయగా అతను వెంటనే మన నంద్యాల శాసన సభ్యులు యంగ్ అండ్ డైనమిక్ హీరో శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి గారి దృష్టికి తీసుకుపోగా గొప్ప సేవాభావం గల వ్యక్తిగా మంచి మనసుతో వెంటనే స్పందించి బాధితులకు 20,000/ రు.లు ఆర్థిక సహాయం అదించడమే కాక ప్రభుత్వం నుండి సహాయం అందేలా చూడాలని ఎం ఆర్ ఓ కి చెప్పారు. ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డికి బాధితులు ధన్యవాదాలు తెలిపారు.

# మహిళలపై అసభ్యంగా ప్రవర్తిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 15



నంద్యాల పట్టణంలోని సుద్దులపేట,గిరినాథ్ సెంటర్ లో నంద్యాల రెండవ పట్టణ పోలీసులు గస్తీ తిరుగుతుండగా పబ్లిక్ రోడ్డులో ముగ్గురు వ్యక్తులు రోడ్డుపైన వచ్చిపోయే మహిళలకు సైగలు చేస్తూ, ఈలలు కేకలు వేస్తూ, పాటలు పాడుతూ,అసభ్య పదజాలంతో దూషించు, ప్రజలకు అసహ్యం కలుగులాగున ప్రవర్తిస్తూ, శాంతిభద్రతలకు భంగం కలిగే విదంగా న్యూసెన్స్ చేస్తూ ఉండగా అతని నివాస స్థలము గురించి విచారించి సదరు స్వాధీనంలోనికి తీసుకొని స్పెషల్ రిపోర్ట్ ద్వారా నంద్యాల %××% టౌన్ సిఐ రాజారెడ్డి వద్ద పోలీస్ స్టేషన్ నందు హాజరు పరచగా సదరు వ్యక్తిపై సెక్షన్ 294 %ఙూజ% మేరకు కేసు నమోదు చేసి కోర్టు నందు చార్జి షీట్ దాఖలు చెయ్యగా గౌరవ నంద్యాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఆర్. రామభూపాల్ రెడ్డి ముందు హాజరుపరచగా సదరు గౌరవ జడ్జి ఇద్దరు ముద్దాయిలకు ఒకొక్కరికి 05 రోజులు జైలు శిక్ష విధిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి %ఙూా% గారు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఎవరైనా మహిళలను కించపరిచే విధంగా వారి గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తించిన ,బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన, శాంతిభద్రతల విషయంలో ఆటంకం కలిగించిన అట్టి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పట్టుబడిన వ్యక్తి వివరాలు. 1) %వీ%.శివశంకర్ 31 సంవత్సరాలు %ూ /శీ వీ%.జాబులన్న సుద్దులపేట నంద్యాల టౌన్
05 రోజులు జైలు శిక్ష
2) %ూ%.జగదీష్ 35 సంవత్సరాలు %ూ /శీ ూ%.యెల్లప్ప సుద్దుల పేట నంద్యాల టౌన్
05 రోజులు జైలు శిక్ష
3) షేక్.ఫరూక్ 21 సంవత్సరాలు %ూ /శీ ూ%.సైదు గిరినాథ్ సెంటర్ నంద్యాల టౌన్
05 రోజులు జైలు శిక్ష.

# ప్రాజాపోరు యాత్రను విజయవంతం చేద్దాం.

-ఈ నెల 21 నుంచి 29 వరకు.
-నియోజకవర్గం వ్యాప్తంగా 50 సమావేశాలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 15:



రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి చేపడుతున్న ప్రజా పోరు యాత్రను విజయవంతం చేద్దామని నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పిలుపునిచ్చారు.రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి,నంద్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు బైరెడ్డి శబరి,నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు సూచనల మేరకు పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు,కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ప్రారంభించిన ప్రజా పోరు కార్యక్రమాన్ని పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో విజయవంతం చేయాలని కోరారు.ఈ నెల 21 నుంచి ప్రారంభించి 29 వ తేదీ ముగుస్తుందని అన్నారు.నియోజకవర్గంలో 50 సమావేశాలు నిర్వహించాలని పేర్కొన్నారు.ప్రచార రథం ద్వారా కేంద్రప్రభుత్వం పథకాలు వివరించాలని అన్నారు.ప్రజా పోరు కార్యక్రమం రూట్ మ్యాప్,కార్యకర్తల అభిప్రాయం,నంద్యాల అసెంబ్లీ పరదిలో ప్రధాన సమస్యలు కరపత్రాల ద్వారా రూపకల్పనపై సమావేశంలో చర్చించారు. బిజెపి ముఖ్యనాయకులు,కార్యకర్తలు ప్రజా పోరు యాత్రను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కసెట్టీ కృష్ణ మూర్తి,చంద్ర శేఖర్,మేడా మురళీధర్,రామకృష్ణా రెడ్డి,స్వాతి రాయల్,ఉపేంద్ర రెడ్డి,లక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో 8,842 మంది ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు 13.62 కోట్ల నగదు పురస్కారాలు.

### -జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 15:
జిల్లా వ్యాప్తంగా 8,842 మంది ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు 13.62 కోట్ల నగదు పురస్కారాలు అందించామని జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం గుంటూరు జిల్లా ఫిరంగిపురం నుంచి వరుసగా 4వ ఏడాది వాలంటీర్లకు అభినందన కింద ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవా మిత్రా, సేవారత్న, సేవా వజ్ర అవార్డులను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రధానం చేసే ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, ఏపీఎస్పిడిసిఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ అబుల్ కలాం, కేడిసిఎంఎస్ చైర్మన్ శిరోమణి మద్దయ్య, డీఎల్ డిఓ కల్యాణి గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్ లు తదితరులు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలబడి లంచాలు, వివక్షకు తావులేకుండా ప్రభుత్వ సేవలందిస్తున్న నిస్వార్థ సేవా సైనికులైన వాలంటీర్లను అభినందిస్తూ జిల్లా వ్యాప్తంగా 8,842 మంది వాలంటీర్లకు 13.62 కోట్ల నగదు పురస్కారాలు అందిస్తున్నామన్నారు. జిల్లాలో 33 మందికి సేవా వజ్ర, 174 మందికి సేవా రత్న, 8635 మందికి సేవా మిత్ర మొత్తం 8,842 మంది ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు అవార్డులను ప్రదానం చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. అవినీతికి తావు లేకపోవడం, సచ్ఛీలత, ఇంటింటి సర్వే, హాజరు ద్వారా ప్రజలకు అందుబాటులో ఉండడం, యాప్ ల వినియోగం, నవరత్నాల అమల్లో భాగస్వామ్యం తదితర అంశాలలో పనితీరును ప్రామాణికంగా తీసుకొని అవార్డులకు ఎంపిక చేశామని కలెక్టర్ తెలిపారు.
ఉమ్మడి జిల్లాపరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ వరుసగా నాలుగో ఏడాది ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలా వాలంటీర్ల సేవలను గుర్తించి ప్రభుత్వం అభినందించడం హర్షనీయమన్నారు. ఈ ఏడాది సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర నగదు పురస్కారాల మొత్తాన్ని మరింత పెంచి ప్రభుత్వం అందిస్తోందన్నారు.
అనంతరం ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా కలెక్టర్, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్, ఏపీఎస్ డిసిఎల్ డైరెక్టర్, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ అబుల్ కలాం, కేడిసిఎంఎస్ చైర్మన్ తదితరుల చేతుల మీదుగా ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లను సన్మానించి సేవా మిత్రా, సేవారత్న, సేవా వజ్ర అవార్డులను ప్రధానం చేశారు.



## నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో.

**- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి...- ఆస్పత్రి సూపరింటెంట్ ప్రసాద్ రావు**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 15:
నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో సూపర్ స్పెషలిటీ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ ప్రసాద్ రావు తెలిపారు. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆసుపత్రి సూపరిండెంట్ మాట్లాడుతూ నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి లో సూపర్ స్పెషలిటీ వైద్య సేవలు ప్రారంభమయ్యాయన్నారు.
న్యూరో, నెఫ్రాలజీ, యురాలజీ తో పాటు కిడ్నీ సంబదిత వ్యాధులకు సంబందించిన వైద్యులు అందుబాటులో ఉన్నారని, ఈ విభాగాలలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులలో వైద్యులను నియమించడం జరిగిందన్నారు. నెఫ్రాలజీ, న్యూరాలజీ ఓపీ మంగళ, గురు, శనివారాల్లో, యూరాలజీ, న్యూరో ఫిజీషియన్ ఓపీ సోమ, బుధ, శుక్రవారాల్లో ఉంటుందని వివరించారు. వీటితో పాటు త్వరలో క్యాన్సర్, గుండె సంబంధ వైద్య నిపుణులు రానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎంవో డా. శిరీష, డా. నిరంజన్ తో పాటు నూతనంగా ఏర్పాటయిన వివిధ విభాగాల స్పెషలిస్ట్ వైద్యులు పాల్గొన్నారు.

## కనిగిరి పట్టణ యూత్ నాయకులు ఫిజియోథెరపిస్ట్ షేక్ రసూల్ షేక్ అమీర్ బ్లాషను పరామర్శించిన వైసిపి ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి ఫిబ్రవరి 15
ఇటీవల అనారోగ్యం తో చికిత్స చేసుకున్న ఆయనను వారి గృహానికి వెళ్లి పరామర్శించారు ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితి పై వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ జడ్పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి కనిగిరి జెడ్పిటిసి కస్తూరి రెడ్డి, కటికల వెంకటరత్నం గొబ్బెల్ల శ్రీను, మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు బొట్టు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# నంద్యాల అందం.. మేడిపండు చందం.

**-కాల్వల పరిస్థితి చూడతరమా - సమస్యలపై నిలదీసిన కాంగ్రెస్ నేత గోళ్ల రాజేష్**







ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 15:
నంద్యాల అందం.. మేడిపండు చందంగా మారిందని,కాల్వల పరిస్థితి చూడతరమా అని స్థానిక సమస్యలపై కాంగ్రెస్ నేత గోళ్ల రాజేష్ నిలదీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శానిటేషన్ సిబ్బంది, అత్యవసరాల కోసం కాల్వల్లో పూడికల కోసం 60 మందిని ఏర్పాటు చేశారని చెబుతూ లక్షల్లో జీతాలు తీసుకుంటున్నా, ఎందుకు కాలువలను శుభ్రం చేయలేక పోతున్నారని ఆయన నిలదీశారు. శానిటేషన్ సిబ్బందికి ప్రతి నెల అక్షరాల కోటి 30 లక్షలు జీతాలకు ఖర్చు చేస్తున్నట్లు తెలిసిందని,దోమల నివారణ పట్టించుకోరు, కాల్వల్లో పూడికలు తీయరు, పన్నులు మాత్రం కట్టించుకుంటారని రాజేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికయినా మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి శానిటేషన్ పై శ్రద్ధ పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. బస్ స్టాండ్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు వున్న కాల్వలో చెత్తా, చెదారం లేకుండా ఒక రోజైనా ఉందా అని నిలదీశారు. డబరాల మసీదు ఎదురుగా రోజు కాల్వల్లో చెత్త అడ్డం పడుతూ రోజు మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తుంటుందని,అధికారుల పనితీరుకు ఇది నిదర్శనమని ఆరోపించారు. సందు గొందుల్లో ఇక చెప్పనవసరం లేదని ప్రజలు ఆరోపిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సాయంత్రం వేళ బయటికి రావాలంటేనే దోమల భాదతో ప్రజలు బయటికి రాని పరిస్థితి ఏర్పడిందని, దోమల బాధ నుండి చెత్తాచెదారం నుండి ప్రజలను కాపాడాలని కాంగ్రెస్ నేత గోళ్ళ రాజేష్ డిమాండ్ చేశారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న దద్దాల

కనిగిరి ఫిబ్రవరి 15
పేరంగుడుపల్లి సర్పంచ్ ఇండ్ల రాయుడు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ కార్యక్రమంలో జడ్పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వై ఎం ప్రసాద్ రెడ్డి కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కనిగిరి జెడ్పిటిసి కస్తూరి రెడ్డి వైసీపీ నాయకులు కటికల వెంకటరత్నం సిద్ధారెడ్డి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు

## కమ్మేసిన పొగ మంచు...!

బెల్లంకొండ
బెల్లంకొండ మండల కేంద్రంతో పాటు పరిసరాల గ్రామాల్లో గురువారం దట్టంగా పొగ మంచు కమ్మేసింది. మాచర్ల-గుంటూరు ప్రధాన రహదారిపై పొగముంచు కమ్ముకొని వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.ఇళ్ల మధ్యలో సైతం మంచు కమ్మేసింది.ఉదయం 10 గంటల వరకు పొగ మంచు తగ్గలేదు.దీంతో ఉదయం పనులకు వెళ్లే రైతులు, కూలీలు కూరగాయల విక్రయదారులు అవస్థలు పడ్డారు.

## నేడు జరిగే గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయాలి

### -జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి

కనిగిరి ఫిబ్రవరి 15
నరేంద్ర మోడీ పాలనలో రైతుల, కార్మికుల ఆదాయాలకు బదులు కష్టాలు రెట్టింపు అయ్యాయని, ప్రభుత్వ ఉద్యోగాలు లేక స్వయం ఉపాధిలో ఆదాయం లేక కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయని శుక్రవారం జరిగే గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి అన్నారు. గురువారం కనిగిరి దర్శి చెంచయ్య భవన్లో వామపక్షాల రైతు సంఘాల నాయకుల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అవుతున్న రైతన్న కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు, సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలు ఆదాని ,అంబానీలకు కట్టబెడుతుందని అన్నారు. రైతులు పోరాటాల ద్వారా సాధించుకున్న మూడు నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయలేదని, కార్మికుల లేబర్ కోడ్లను కుదించి పాలన చేయటం హేయమైన చర్య అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ నిధులు తగ్గించి కూలీలకు జీవనాధారం లేకుండా బిజెపి కుట్రలు చేస్తుందన్నారు. కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయకుండా సమ్మెకు కాలరాస్తూ కాంట్రాక్టు లేబర్ విధానంతో శ్రమ దోపిడీకి పాల్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వము అవలంబించే రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను బుద్ధి చెప్పటానికి దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఒంగోలు బస్టాండ్,



పామూరు బస్టాండ్ పురవీధుల్లో కరపత్రాలతో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిసికేశవరావు, సిపిఐ మండల కార్యదర్శి జి పి రామారావు ఏ ఐ టి యు సి కనిగిరి నియోజకవర్గ అధ్యక్షుడు గుజ్జుల బాలిరెడ్డి, కాసిం పీరా, రాము తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఇళ్ళ పట్టాల రిజిస్ట్రేషన్ పరిశీలించిన కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

కనిగిరి ఫిబ్రవరి 15
నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కింద మంజూరు చేసిన ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు.గురువారం పట్టణంలోని ఒకటవ సచివాలయంలో నవరత్నాలు, పేదలందరికీ ఇళ్లు, పేదలందరికీ ఇచ్చిన ఇంటిపట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు.
అనంతరం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ లబ్ధిదారులను, సచివాలయం సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఇల్లు ఉండాలనే ఉద్దేశంతో ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి ఇళ్లు కట్టించే ఏర్పాటు చేసిందన్నారు.వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి వారికి సర్వ హక్కులు కల్పించేలా చర్యలు తీసుకుంటోందన్నారు.ఈ రిజిస్ట్రేషన్ డాకుమెంట్ ద్వారా బ్యాంకులలో లోన్లు పొందే అవకాశం ఉందన్నారు.కనుక లబ్ధిదారులందరూ జగనన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ అశోక్ విఆర్ఓ నాగరాజు, బ్రహ్మ రెడ్డి. రామాంజనేయులు కౌన్సిలర్ రమణబోయన ప్రశాంతి శ్రీనివాసులు సచివాలయం కన్వీనర్ జానీ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.